క్లుప్తంగా

ఖమ్మం సభను జయప్రదం చేయాలి

డిచ్‌పల్లి: ఖమ్మంలో ఈనెల 3,4,5 తేదీల్లో నిర్వహించనున్న విప్లవపార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వెంకన్న, సాయగౌడ్, మురళి, కిషన్, మోహన్, సాయిబాబా పాల్గొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలి



డిచ్‌పల్లి: బోధన్, సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీలను సబ్ కమిటీలో చేర్చి తెరిపించి, ప్రభుత్వమే నడిపించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీలపై పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు నాయకత్వంలో వేసిన సబ్‌కమిటీని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సబ్ కమిటీలో ఎన్సీఎస్ఎఫ్ లేకపోవడాన్ని విభేదిస్తున్నామని పేర్కొన్నారు. నాయకులు సాయిరెడ్డి, దేవస్వామి, సాయినాథ్ పాల్గొన్నారు.

రుణాలను రికవరీ చేయాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలను వందశాతం రికవరీ సాధించాలని ఐకేపీ ఏపీఎం మోహన్ సూచించారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం ఈసీ సభ్యుల సమావేశం నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ.. మండలంలో బ్యాంకు లింకేజీ లక్ష్యం, స్త్రీనిధి లక్ష్యాన్ని వీలైనంత త్వరగా చేరుకునేలా చూడాలన్నారు. రేవతి, సుశీల, లక్ష్మీ, స్వరూప పాల్గొన్నారు.

విత్తనాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఇందల్వాయి: పురుగుమందులు, విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఏవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ యజమానులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఫర్టిలైజర్ యజమానులు తమ షాపు వివరాలతోపాటు పురుగుమందులు, విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన పురుగుమందు, విత్తనాలపై పూర్తి వివరాలతో కూడిన రసీదులు ఇవ్వాలన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ వర్సిటీలో విద్యార్థుల మెస్ బకాయిల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్, గణేష్ డిమాండ్ చేశారు. కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్న గొంతుకలను నొక్కడం బాధాకరమన్నారు. నాయకులు ఎస్కే అషూర్, అనిల్, వర్ధన్, చరణ్, సుమన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లిలో పల్లె ప్రగతిలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం ట్రైనీ అదనపు కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. అనంతరం జీపీ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఐకేపీ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌పై ఆమె సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఏపీవో రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని అభ్యాస పాఠశాలలో గురువారం వెల్జాన్ ప్రాజెక్టు పేరుతో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకారంతో, రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో అయిదుగురు విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. మెప్మా పీడీ, రోటరీ జేమ్స్ సభ్యుడు రాజేందర్, భూలోకం విజయకాంతరావు, బంగారు వీరబ్రహ్మం, అనంత కులకర్ణి, రాజశేఖర్, సూర్య ప్రకాష్, రంజిత్ ఠాగూర్, పద్మ శ్రీనివాస్, గౌరి శంకర్, సుజన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



నిజామాబాద్‌రూరల్: నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్ గురువారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. అలాగే సారంగాపూర్, ఖానాపూర్, కాలూరు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు.

చెత్త తూకం వేసేదెలా?

- నగరంలోని డంపింగ్‌యార్డులో పనిచేయని ధర్మకాంట
- ఇష్టారాజ్యంగా చెత్త తరలింపు
- పట్టించుకోని అధికారులు

నగరంలోని డంపింగ్ యార్డు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సిబ్బంది డంపింగ్ యార్డుకు తీసుకువచ్చిన చెత్తను బరువు చూసి, తీసుకెళ్లాలి. కానీ ధర్మకాంట(వేయింగ్ మిషన్) పనిచేయకపోవడంతో ఇష్టారీతిన చెత్తను తరలిస్తున్నారు. దీంతో నిత్యం ఎంత చెత్తను సేకరిస్తున్నారో వివరాలు తెలియడం లేదు.



పనిచేయని వేయింగ్ మిషన్‌పై ఉంచిన చెత్త వాహనం

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 60 డివిజన్ల పరిధిలో నిత్యం మున్సిపల్ కార్మికులు చెత్త సేకరణ చేస్తుంటారు. ఈ చెత్తను వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. అక్కడ సిబ్బంది చెత్త వాహనం వేయింగ్(బరువు) చూసి, ఎంత చెత్త వచ్చిందో లెక్కగట్టి, డంప్ చేస్తారు. కానీ బరువు చూడాల్సిన ధర్మకాంట (వేయింగ్ మిషన్) పనిచేయకపోవడంతో ఇష్టారీతిన చెత్తను తరలిస్తున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

పనిచేయకున్నా.. చేస్తున్నట్లు..

డంపింగ్‌యార్డు పరిశీలనకు అధికారులు వచ్చిన రోజు ధర్మకాంట పని చేయకున్నా దానిపై చెత్త తీసుకువచ్చే వాహనాలు నిలిపి, వేయింగ్ వస్తున్నట్లు నటించి మరీ పంపడం గమనార్హం. ఇటీవల ట్రైనీ ఐఏఎస్ డంపింగ్‌యార్డుకు వస్తున్న విషయాన్ని తెలుసుకొని ఇలాగే చేయడంతో చాలా మంది కార్మికులు అవాక్కయ్యారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో చెత్త సేకరణ నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి డంపింగ్‌యార్డులో సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్త సేకరణ అంతంతే..

నగరంలో చెత్త తరలింపునకు కంపోక్టర్–2, టిప్పర్, ఐచర్–9, ట్రాక్టర్–20, టాటా మినీవాహనాలు– 63, ఓసీడీ వాహనాలు–26 ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం 180 మెట్రిక్ టన్నుల నుంచి 200మెట్రిక్ టన్నుల చెత్త డంపింగ్‌యార్డు వస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ డంపింగ్‌యార్డులోని ధర్మకాంట గత కొన్ని నెలలుగా పని చేయడం లేదు. దీంతో వాహనాల్లో చెత్త సేకరణ అంతంత మాత్రంగానే జరుగుతుంది. చాలా వాహనాల్లో సగం వరకే చెత్తను తీసుకవస్తున్నారు. పైగా ధర్మకాంట మీద వే యింగ్ వేసినట్లు చెత్త వాహనాన్ని దానిపై ఉంచి మమా అనిపించేస్తున్నారు. కొన్ని వాహనాలు నేరుగా ధర్మకాంటకు సంబంధం లేకుండానే డంపింగ్‌యార్డులో చెత్తను వేస్తున్నారు. దీంతో నిత్యం ఎంతమేర చెత్త వస్తుందో తెలియదు. కానీ వాహనాల లెక్క చూపిస్తూ, రికార్డులో రాస్తున్నామని సిబ్బంది లెక్కలు చెప్పడం గమనార్హం.



వివరాలను బుక్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

కొత్త ధర్మకాంటను తీసుకువస్తాం..

డంపింగ్‌యార్డులో గత నాలుగు నెలలుగా ధర్మకాంట పని చేయడం లేదు. మరమ్మతులు చేయించలేదు. త్వరలో కొత్త ధర్మకాంట రాబోతుంది. అప్పటి వరకు చెత్త వాహనాల్లో తీసుకవస్తున్న చెత్తను నోట్ చేసుకుంటున్నాం. నూతన ధర్మకాంటను త్వరగా ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకుంటాం.

– సాల్మన్, డంపింగ్‌యార్డు ఇన్‌చార్జి

చదువుతోనే సమాజంలో గుర్తింపు..

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదోతరగతి విద్యార్థులకు బుధవారం రాత్రి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా, పూర్వ విద్యార్థి, రాష్ట్ర ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్‌నాయక్ తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి హాజరై, మాట్లాడారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి మోహన్‌నాయక్ అందించిన రూ. లక్ష సాయంతో విద్యార్థుల కోసం కొనుగోలు చేసిన బ్యాగులు, హాకీ స్టిక్‌లు, వాలీబాల్స్, ఫుట్‌బాల్స్, మైక్ సౌండ్ సిస్టమ్‌ను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంపీడీవో రవీందర్, హెచ్ఎం బి.సీతయ్య, ఉపాధ్యాయులు, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి, టీపీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, పాలసాని శ్రీనివాస్, తోట చిన్నసాయిలు, బూస సుదర్శన్, నాయకులు మహేందర్‌రెడ్డి, గురడి నర్సారెడ్డి, గడ్డం నర్సారెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లో ఆహ్వానించారు. మాజీ జెడ్పీటీసీ శక్కరికొండ ధర్మపురి తనయుడు సాగర్, నాయకులు కంచెట్టి గంగాదర్, ఎంపీటీసీ నర్సయ్య ఉన్నారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం






కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు.. సీపీ కల్మేశ్వర్..

సుభాష్‌నగర్/నిజామాబాద్‌రూరల్: జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్‌వో వికాస్ మీనా తదితరులు కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రిని రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. బీజేపీ ఓబీసీ మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ హెలీప్యాడ్ వద్ద కేంద్ర మంత్రికి భగవద్గీత అందజేశారు.



ట్రెసా నాయకులు



నితిన్ గడ్కరీకి భగవద్గీత అందజేస్తున్న స్వామియాదవ్

అండర్‌పాస్ రోడ్డుపై ట్రాఫిక్‌జామ్



నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని మాధవనగర్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు మాధవనగర్ నుంచి బైపాస్ రోడ్డుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో లారీ ఇరుక్కుపోవడంతో ఇరువైపులా వందలాది వాహనాలు ఆగిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గంటల తరబడి రోడ్డుపై వేచి ఉండడంతో ఉద్యోగులు, సామాన్య ప్రజానికం అసహనానికి గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాధవనగర్ రైల్వేగేట్‌ను వెంటనే తెరిపించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రతి ఒక్క రూ ఆర్థిక క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని ఆర్బీఐ ఏజీఎం అనిల్ కుమార్ సూచించారు. బోర్గాం(పి) జెడ్పీ పాఠశాలలో గురువారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొదుపు చేసుకున్న డబ్బుతో సంపాదించే వివిధ మార్గాలను తెలుసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం శంకర్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

డ్రెయినేజీలు శుభ్రమయ్యాయి..

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో గల డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో సాక్షి దినపత్రిలో గత నెల 29న 'పారిశుద్ధ్య నిర్వహణ ఇలాగేనా'...! అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించారు. గురువారం డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ ప్రత్యేకంగా ఆయా డివిజన్లలో పర్యటించారు. జోన్–3లో డ్రెయినేజీలు అధ్వానంగా ఉండటంతో సానిటేషన్ ఇన్‌చార్జిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే డ్రెయినేజీలను శుభ్రం చేశారు.




జోన్–3లో శుభ్రపరిచిన డ్రెయినేజీ


సంక్షిప్తం

శిక్షణకు వెళ్లిన టీచర్లు

నిజామాబాద్‌అర్బన్: గుజరాత్‌లోని ఐఐటీ–గాంధీనగర్‌లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 3వరకు జరగనున్న సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ నేషనల్ లెవల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రైనింగ్ క్యాంపునకు జిల్లా నుంచి పలువురు టీచర్‌లు వెళ్లారు. వారిలో దుబ్బ పాఠశాల టీచర్ ముద్దుకృష్ణ, గుండారం టీచర్ శ్రీపాద్, ఏర్గట్ల టీచర్ రాజశేఖర్ ఉన్నారు.

లీప్ డేలో ఒక్కటైన జంటలు





సిరికొండ: మండలంలోని నారాయణపల్లెకు చెందిన నిత్యరెడ్డి, పెద్దతాడెంకు చెందిన ఉదయ్‌భాస్కర్‌రెడ్డిల వివాహం లీప్ డే (ఫిబ్రవరి 29) గురువారం సిరికొండలో జరిగింది. అలాగే మండలంలోని తాళ్లరామడుగు వడ్డెర కాలనీకి చెందిన రాజకుమార్, జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన సంతోషి వివాహం కూడా గురువారం జరిగింది. దీంతో పెళ్లి రోజును నాలుగేళ్లకు ఒకసారి జరుపుకోవడం చాలా థ్రిల్లింగ్ ఉంటుందని నూతన వధూవరులు తెలిపారు.

డీఎల్‌గా ఎంపిక

నిజామాబాద్ సిటీ: ఇటీవల విడుదలైన గురుకులాల డిగ్రీకళాశాల అధ్యాపక ఉద్యోగ ఫలితాల్లో ప్రముఖ పరిశోధకుడు, రచయిత, కవి డా. మల్లెగోడ గంగాప్రసాద్ డీఎల్(డిగ్రీ లెక్చరర్)గా ఉద్యోగం సాధించారు. మల్లెగోడను తన గురువు కాసర్ల నరేష్‌రావు అభినందించారు.

అగ్నివీర్‌కు కాల్పోల్ విద్యార్థిని..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కాల్పోల్‌తండాకు చెందిన విద్యార్థిని మౌనిక అగ్నివీర్‌కు ఎంపికైంది. మౌనిక ప్రస్తుతం గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ మూడోసంవత్సరం చదువుతోంది. మౌనిక అగ్నివీర్‌కు ఎంపిక కావడం పట్ల కుటుంబసభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌పై హర్షం

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంపై టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నియమకాలను వేగంగా చేపట్టాలన్నారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

ధర్పల్లి: మండలంలోని చల్లగర్గె గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3250 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఎస్సెస్సీ టాలెంట్ టెస్ట్

డిచ్‌పల్లి: మండలంలోని విక్టరీ, వందేమాతరం, వాణి, విద్యా స్కూల్స్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. తెయూ అధ్యాపకురాలు ప్రసన్నరాణి, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు రాచకొండ విఘ్నేష్, సంధ్య రెడ్డి, ప్రసాద్, దినేశ్, చిత్రు, పవన్, ఆయా విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

బకాయి బిల్లుల కోసం సమ్మెచేస్తాం

నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన బకాయి బిల్లుల కోసం ఈనెల 13 నుంచి సమ్మె చేస్తామని కార్మికులు తెలిపారు. ఈమేరకు గురువారం వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఏడీఈకి వినతిపత్రం ఇచ్చారు.

క్యారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా సంతోష్ కుమార్

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఇటీవల తెలంగాణ క్యారం అసోసియేషన్ ఎన్నికల నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడిగా క్యాతం సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా మదన్‌రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేటి చిత్రం..



గుంతలమయంగా మారిన కృష్ణమందిర్ నుంచి బైపాస్‌కు వెళ్లే రోడ్డు

రోడ్డును బాగుచేయరూ..

నగరంలోని దుబ్బ కృష్ణ మందిర్ నుంచి బైపాస్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దారి పొడవున గుంతలు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం..

ముగిసిన మహా కుంభాభిషేకం



నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌నాగారం: నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవం గురువారం ముగిసింది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో గత మూడురోజులుగా ఈ మహోత్సవాలు జరిగాయి. అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, మేయర్ నీతూ కిరణ్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాల్తి రవికుమార్, పార్శి రాఘవేంద్ర, ఆలయ అర్చకుడు వేలేటి గౌరిశంకర్ శర్మ, కార్యక్రమ కన్వీనర్లు గజవాడ నరేందర్ గుప్తా, రాజేందర్, సతీష్, ఆగమయ్య, శ్రీనివాస్, కొండ దేవరాజ్ పాల్గొన్నారు.

వైభవంగా అనంతపద్మనాభస్వామి కల్యాణోత్సవం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని మల్కాపూర్(ఏ), లక్ష్మాపూర్ వీడీసీల ఆధ్వర్యంలో అనంతపద్మనాభ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి కల్యాణం నిర్వహించారు. మల్కాపూర్ వీడీసీ అధ్యక్షుడు ఇసాంపల్లి చిన్నగంగారం, లక్ష్మీపూర్ వీడీసీ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, అర్చకులు మల్కునూరి రమణచారి నేతృత్వంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా శ్రీవారి రథోత్సవం



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తేజ చక్రవర్తుల, మాజీ సర్పంచ్ గోర్త పద్మ, మాజీ ఉపసర్పంచ్ గోర్త రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ధ్యేయం



డిచ్‌పల్లి: రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)లో ఉన్న ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని డీఆర్‌డీవో సాయాగౌడ్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డిచ్‌పల్లి, ఇందల్వాయి ఐకేపీ వీవోఏలు, సీసీలకు 'లక్‌పతి దీదీ' కార్యక్రమంపై శిక్షణ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి డీఆర్‌డీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందించి, సరైన జీవనోపాధులు కల్పించి ఆర్థికంగా సహాయం చేయాలన్నారు. ఇందుకోసం సభ్యురాలి వారిగా ప్రణాళికలు తయారు చేయలని సూచించారు. సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో రవీందర్, డీపీఎం సాయిలు, ఏపీఎంలు గంగాధర్, రాజేందర్, రజిత పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,050	వెండి (కిలో)	74,100
22 క్యారెట్స్	59,060		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 01.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 7.30, 10.30
- స్క్రీన్-2 చారి-111 (తెలుగు) - 11.00, 1.40, 7.40, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 4.30, కిక్ (తెలుగు) - 10.30
- స్క్రీన్-3 మా ఊరి రాజారెడ్డి (తెలుగు) - 10.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 4.30, భూతద్దం భాస్కర్ - 4.20, 10.20, ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 11.00, 1.55, 4.50, 7.45, 10.40
- స్క్రీన్-2 డ్యూన్ - 2 (ఇంగ్లిష్) - 10.00, చారి 111 (తెలుగు) 1.30, 4.20, 10.10 భూతద్దం భాస్కర్ (తెలుగు) - 7.10
- స్క్రీన్-3 భూతద్దం భాస్కర్ (తెలుగు) - 12.10, డ్యూన్ - 2 (ఇంగ్లిష్) - 3.10, 6.40, 10.10
- స్క్రీన్-4 ఇంటి నెం. 13 (తెలుగు) - 1.05, కిక్ - 3.50, ఆర్టికల్ 370 (హిందీ) 7.15, భూతద్దం భాస్కర్ - 10.40

దేవి	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు)
నటరాజ్	ఇంటి నెం. 13 (హిందీ)
లలితామహల్	కిక్ (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)